విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 1 | **1. మాతృభావన**<br>• కవి పరిచయం, ప్రక్రియ, నేపథ్యం, ప్రక్రియా పరిచయం.<br>• ఒకటి నుండి పది పద్యాలను నాలుగు రోజుల్లో పూర్తిచేసుకోవడం.<br>• ప్రతిపదార్థాలను, కంఠస్థ పద్యాలను, వాటి భావాలను బోధించడం.<br>• అవగాహనాత్మక ప్రశ్నలకు జవాబులు చెప్పించుట.<br>• స్త్రీలపట్ల శివాజీకి గల గౌరవమర్యాదలను వివరించి చెప్పడం. | పాఠ్యపుస్తకం,<br><br>అంతర్జాలంలోని చిత్రాలు | • పాఠ్యభాగ కవి గడియారం వేంకటశేషశాస్త్రిగారిని గురించి వివరించి కవి పరిచయం చేయడం.<br>• పాఠ్యభాగ పద్యాలను ప్రభావోత్పాదకంగాను, దోషరహితంగాను, ఆదర్శపఠనం చేయడం<br>• క్రింది ముఖ్యమైన పద్యాలకు ప్రతిపదార్థాలను వివరించి చెప్పడం, ఆ పద్యాలకు ప్రతిపదార్థ భావాలను, వివరించి చెప్పడం అవి;<br>1. శివరాజంతట ..... సైరింపుమీ!<br>2. అనలజ్యోతుల ..... సాగునే!<br>3. మా సర్దారుడు ..... సారింపుమీ!<br>• అవగాహనాత్మక ప్రశ్నలకు జవాబులు చెప్పే విధంగా శిక్షణ ఇవ్వడం.<br>• నూతన పదాలకు అర్థాలను, భావావిష్కరణ చేయడం.<br>• శివాజీ వ్యక్తిత్వాన్ని, ఆదర్శాలను తెలియజెప్పడం.<br>• పద్యపఠనాభిరుచిని కల్గించడం | • ఉపాధ్యాయుని ప్రభావోత్పాదక ఆదర్శపఠనం విని విద్యార్థులు దోష రహితంగా పద్యాలను చక్కగా చదవగలగడం<br>• ఉపాధ్యాయుడు ముఖ్యంగా, ప్రత్యేకంగా బోధించిన మూడు పద్యాలకు ప్రతిపదార్థాలను, భావాలను సాధన చేయడం<br>• కవి పరిచయాన్ని సొంతంగా రాయడం<br>• నూతన పదాలకు అర్థాలను గ్రహించుట<br>• అవగాహనాత్మక ప్రశ్నలకు చక్కగా సమాధానాలను చెప్పగలగడం. | • విద్యార్థులు పాఠ్యాంశ బోధన ద్వారా పాఠ్యభాగ నేపథ్యాన్ని ప్రక్రియను సొంతంగా రాయగల్గడం.<br>• పాఠ్యాంశంలోని మిగిలిన ఏడు పద్యాలకు భావాలను అర్థాలను సొంతంగా రాసి ప్రదర్శించడం.<br>• శివాజీ మహరాజు యొక్క జీవిత చరిత్రను సచిత్రంగా రాసి ప్రదర్శించడం.<br>• పద్యాలలోని నూతన పదాలకు పదజాల వ్యాకరణాంశాలను సేకరించడం.<br>• కావ్య ప్రక్రియను వివరంగా తెలుసుకోవడం. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 2 | • వ్యక్తీకరణ, సృజనాత్మకత<br>1. వ్యాసరూప ప్రశ్నలకు సమాధానాలు<br>2. సృజనాత్మకత ప్రశ్నలకు సమాధానాలు<br>• భాషాంశాలు<br>1. పదజాలం; పదాలు; అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, పర్యాయపదాలు, సొంతవాక్యాలు, నానార్థాలు ప్రకృతి, వికృతులు<br>• వ్యాకరణాంశాలు<br>1. సంధిపదాలు<br>2. అలంకారం – స్వభావోక్తి<br>3. పదాలు – గణాలను గుర్తించుట<br>• ప్రాజెక్టు పని | గ్రంథాలయం | • ఉపాధ్యాయుడు వ్యాసరూప, సృజనాత్మకత ప్రశ్నలకు, సరళంగానూ, సృజనాత్మకంగానూ, సొంతంగా రాయడానికి శిక్షణనివ్వడం.<br>• ముఖ్యంగా క్రింది వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలకు జవాబులు రాయడానికి మార్గదర్శనం చేయడం<br>• వ్యాసరూప ప్రశ్న<br>• మాతృభావన పాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని సొంతమాటల్లో రాయండి.<br>• సృజనాత్మకత ప్రశ్న<br>• మాతృభావన పాఠం ఆధారంగా స్త్రీల పట్ల మనం ఎలా ప్రవర్తించాలో, మన బాధ్యతలు ఏమిటో తెలుపుతూ నినాదాలు, సూక్తులు రాయండి.<br>• భాషాంశాల్లో ముఖ్యంగా పదజాలంలో; పదాలు; అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, పర్యాయపదాలు, సొంత వాక్యాలు, నానార్థాలు ప్రకృతి, వికృతులు – వీటిపై అవగాహన కల్పించడం.<br>• వ్యాకరణాంశాల్లో – సంధులు – సవర్ణ, గుణ, అనునాసిక, రుగాగమ, లు, ల, న, ల సంధుల పట్ల అవగాహన కల్పించడం.<br>• పదాలకు గణాలను గుర్తించడం.<br>• అలంకారాల్లో స్వభావోక్తి అలంకారాన్ని పరిచయం చేయడం. | • పద్యపఠనాభిరుచిని ఆస్వాదించడం.<br>• ముఖ్యమైన వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలకు సరళ భాషలో సొంతంగా జవాబులు రాయగల్గడం, చదవడం<br>• మిగిలిన వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలకు సొంతంగా సమాధానాలను రాయగల్గడం.<br>• పదజాలం, వ్యాకరణాంశాల్లో ఉపాధ్యాయుడు బోధించిన ప్రత్యేక అంశాలపై అవగాహన కలిగి జవాబులను రాయగల్గడం.<br>• సొంత వాక్యాలను రాయగలిగే నైపుణ్యాలను ప్రదర్శించడం. | • శివాజీ ఏకపాత్రాభినయాన్ని సొంత మాటల్లో రాయడం.<br>• స్త్రీ రత్నములు పూజ్యులే అన్న మాటలను సమర్థిస్తూ మీ అనుభవాల ఆధారంగా వివిధ రంగాల్లో ప్రసిద్ధి చెందిన వారి వివరాలను సేకరించి రాయడం.<br>• స్త్రీల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుల వివరాలను సేకరించి రాయడం.<br>• భాషాంశాల్లోని, వ్యాకరణాంశాల్లోని త్రిక, అత్వ సంధులకు ఉదాహరణలను సేకరించడం. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 3 | **2. అమరావతి**<br>• పాఠ్యభాగ పరిచయం, పాఠ్యభాగ నేపథ్యం, ప్రక్రియా పరిచయం<br>• పాఠ్యభాగ అధ్యయనం<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకత<br>1. లఘుసమాధాన ప్రశ్నలు<br>2. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>3. సృజనాత్మకత ప్రశ్నలు<br>• భాషాంశాలు<br>పదజాలం: అర్థాలు, సొంత వాక్యాలు, పర్యాయపదాలు<br>• వ్యాకరణాంశాలు<br>1. అనునాసిక సంధి, పడ్వాదిసంధి.<br>2. అతిశయోక్తి అలంకారం<br>• ప్రాజెక్టు పని | పాఠ్యపుస్తకం,<br>గ్రంథాలయం<br>వ్యాకరణ చంద్రిక | • ఉపాధ్యాయుడు పాఠ్యభాగ ప్రక్రియ అయిన వ్యాస ప్రక్రియను గురించి వివరించడం.<br>• పాఠ్యభాగాన్ని ప్రభావోత్పాదకంగాను, భావయుక్తంగాను, దోషరహితంగాను, ఆదర్శపఠనం చేయడం.<br>• నూతన పదాలకు అర్థాలను, భావావిష్కరణ చేయడం.<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకతకు చెందిన ప్రశ్నలపై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులకు అవగాహన కల్పించడం.<br>• **లఘుప్రశ్నలు:**<br>1. ఆచార్య నాగార్జునుని స్వభావం గురించి రాయండి.<br>2. రాజధాని నగరం అంటే ఏమిటి? రాజధాని నగరానికి, సాధారణ నగరానికి గల తేడాలను వివరించండి.<br>3. అమరావతిలోని శిల్పాల గొప్పతనం ఏమిటి?<br>• **వ్యాసరూప ప్రశ్నలు:**<br>1. అమరావతి సాంస్కృతిక వైభవాన్ని వివరించండి<br>• **సృజనాత్మక ప్రశ్నలు:**<br>1. అమరావతిలోని అద్భుత శిల్ప సంపదను సృష్టించిన శిల్పులను అభినందిస్తూ మిత్రునికి లేఖ.<br>• **భాషాంశాలు:**<br>పదజాలం; పదాలు; అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, పర్యాయపదాలు, సొంతవాక్యాలు, నానార్థాలు, ప్రకృతి, వికృతులు<br>• **వ్యాకరణాంశాలు:**<br>సంధిపదాలు; అలంకాలం; గణాలను గుర్తించుట. | • విద్యార్థులు వ్యాస ప్రక్రియను సొంత మాటల్లో రాయడం.<br>• పాఠ్యాంశాన్ని ఆదర్శ పఠనం విని విద్యార్థులు దోష రహితంగా చక్కగా చదవగలగడం.<br>• ఉపాధ్యాయుడు ముఖ్యంగా ప్రత్యేకంగా బోధించిన, నిర్దేశించిన లఘు, వ్యాస, సృజనాత్మక పాఠ్యాంశాలపై శ్రద్ధ వహించి సొంత మాటల్లో రాయగల్గడం.<br>• పదజాలం, వ్యాకరణం ఉపాధ్యాయుడు బోధించిన ప్రత్యేక అంశాలపై అవగాహన కలిగి జవాబులను రాయగల్గడం. | • రాజధానిగా వెలుగొందిన అమరావతి గొప్పదనాన్ని వ్యాస రూపంలో రాయడం.<br>• "అమరావతీ నగర అపురూప శిల్పాలు" – ఇందులోని ఔచిత్యాన్ని వివరించి రాయడం.<br>• అమరావతి పాఠం చదివిన అనుభూతితో ఒక చిన్న కవితను రాయడం.<br>• వ్యాకరణాంశాలలో ప్రత్యక్ష, పరోక్ష కథన వాక్యాలను సేకరించి రాసి ప్రదర్శించడం |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 4 | **3. జానపదుని జాబు**<br>• కవి పరిచయం, ప్రక్రియ, నేపథ్యం, ప్రక్రియా పరిచయం.<br>• పాఠ్యభాగ అధ్యయనం<br>• వ్యక్తీకరణ - సృజనాత్మకత<br>1. లఘుసమాధాన ప్రశ్నలు<br>2. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>3. సృజనాత్మకత ప్రశ్నలు<br>• భాషాంశాలు<br>పదజాలం: అర్థాలు, సొంత వాక్యాలు, పర్యాయపదాలు<br>• వ్యాకరణాంశాలు<br>1. ఆమ్రేడిత సంధి పదాలు: హాహాహా, ఏమేమి, అక్కడక్కడ, పట్టపగలు, ప్రాతాధిసంధి, భాషాభిరుచిని కల్గించడం.<br>• ప్రాజెక్టు పని | పాఠ్యపుస్తకం,<br>అంతర్జాలం లోని చిత్రాలు<br>వ్యాకరణ చంద్రిక | • పాఠ్యభాగ రచయితయైన బోయి భీమన్న గారిని పరిచయం లేఖ ప్రక్రియను వివరించి చెప్పడం.<br>• వ్యక్తీకరణ - సృజనాత్మకతకు చెందిన ముఖ్యమైన ప్రశ్నలపై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులకు అవగాహన కల్పించడం. జవాబులను రాయగలిగే సమర్థతను కల్గించడం.<br>• **లఘుప్రశ్నలు:**<br>1. "కాలం చాలా విలువైనది" - ఎందుకు?<br>2. "కష్టం ఒకళ్ళది, ఫలితం మరొకళ్ళది" - అని చెప్పడంలోని రచయిత ఉద్దేశం ఏమిటి?<br>3. పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నాయి వివరించండి.<br>• **వ్యాసరూప ప్రశ్నలు:**<br>1. "పల్లెలు కళకళలాడాలంటే మనం ఏమి చేయాలి" సొంతమాటల్లో వివరించండి.<br>2. "పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుటిల్లు" - దీనిని వివరించండి.<br>• **సృజనాత్మక ప్రశ్న:**<br>పాఠం ఆధారంగా కొన్ని నినాదాలు, సూక్తులు రాయండి.<br>• **భాషాంశాలు:** పదజాలం; పదాలు; అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, పర్యాయపదాలు, సొంతవాక్యాలు, నానార్థాలు, ప్రకృతి, వికృతులు రాయడం.<br>• **వ్యాకరణాంశాలు:** ఆమ్రేడిత సంధి పదాలపై అవగాహన కలిగించడం. | • విద్యార్థులు కవి పరిచయాన్ని లేఖ అను ప్రక్రియను సొంతంగా ఉపాధ్యాయుని సూచనలతో రాయడం<br>• పాఠ్యాంశాన్ని ఆదర్శ పఠనం విని విద్యార్థులు దోష రహితంగా చక్కగా చదవగలగడం.<br>• ఉపాధ్యాయుడు ముఖ్యంగా ప్రత్యేకంగా బోధించిన లఘు, వ్యాస, సృజనాత్మక ప్రశ్నలపై శ్రద్ధ వహించి సొంత మాటల్లో రాయగల్గడం.<br>• సంధిరూపాలను గ్రహించి పదాలను విడదీయడంలోను, సంధుల పేర్లను గుర్తించడంలోను సమర్థతను ప్రదర్శించడం. | • పాఠ్యభాగ నేపథ్యాన్ని రాయడం<br>• ఏమి పనిచేయక పోవడమే బద్ధకానికి కారణం దీనిని వివరించండి.<br>• చదువుకున్న వాళ్ళంతా తమ కష్టఫలాన్ని తింటూ పట్టణాలలో సౌక్యం అనుభవిస్తూ ఉన్నారన్న కవి అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తున్నారా? వివరించండి.<br>• ప్రాతాదిసంధి పదాలను చక్కగా విడదీయగలగడం, సంధిని గుర్తించడం.<br>• జాతీయాలపై అవగాహన పెంచుకోవడం. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
| --- | --- | --- | --- | --- | --- |
| 5 | **4. వెన్నెల**<br>• కవి పరిచయం, ప్రక్రియ, నేపథ్యం, ప్రక్రియా పరిచయం, వివరణ.<br>• పాఠ్యభాగ అధ్యయనం : 1 నుండి 9 వరకు గల పాఠ్యాంశ పద్యాల అధ్యయనం.<br>• ప్రతిపదార్థాలను, కంఠస్థ పద్యాలు, పూరణ పద్యాలను, వాటి భావాలను చెప్పడం.<br>• విద్యార్థుల్లో వర్ణనాత్మక శక్తిని, కల్పనాశక్తిని పెంపొందించడం.<br>• ప్రాచీన సాహిత్యంపై అభివృద్ధిని పెంపొందింప చేయడం. | పాఠ్యపుస్తకం,<br>అంతర్జాలంలోని చిత్రాలు | • ఉపాధ్యాయుడు వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలకు విద్యార్థులు సొంతంగా, సరళంగా సమాధానాలు వ్రాయగలిగే సమర్థతను కలిగించడం.<br>• పాఠ్యభాగ పద్యాలను ప్రభావోత్పాథకంగాను, దోషరహితంగాను, ఆదర్శపఠనం చేయడం<br>• క్రింది పద్యాలకు ప్రతిపదార్థాలను వివరించి చెప్పడం, ఆ పద్యాలకు ప్రతిపదార్థ భావాలను, వ్యాకరణాంశములను వివరించి చెప్పడం అవి;<br>1. సురుచిర ..... దిక్తటంబునన్<br>2. దెసలను కొమ్మలొయ్య ... సముత్సుకాకృతిన్<br>• అవగాహనాత్మక ప్రశ్నలకు జవాబులు చెప్పే విధంగా శిక్షణ ఇవ్వడం. | • ఉపాధ్యాయుని ప్రభావోత్పాదక ఆదర్శపఠనం విని విద్యార్థులు దోష రహితంగా పద్యాలను చక్కగా చదవగలగడం<br>• ఉపాధ్యాయుడు ముఖ్యంగా, ప్రత్యేకంగా బోధించిన రెండు కంఠస్థ పద్యాలకు ప్రతిపదార్థాలను, భావాలను సాధన చేయడం<br>• కవి పరిచయాన్ని సొంతంగా రాయడం<br>• నూతన పదాలకు అర్థాలను గ్రహించుట<br>• అవగాహనాత్మక ప్రశ్నలకు చక్కగా జవాబులు చెప్పగలగడం. | • వడిగొని ... నిండు వెన్నెలన్ అనే పద్యాన్ని కంఠస్థం చేసి సొంతంగా పద్యాన్ని ప్రతిపదార్థాన్ని రాయగలగడం.<br>• ప్రక్రియను తెలుసుకొని సొంత మాటల్లో రాయడం. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 6 | **4. వెన్నెల**<br>• వ్యక్తీకరణ, సృజనాత్మకత<br>1. వ్యాసరూప ప్రశ్నలకు సమాధానాలు<br>2. సృజనాత్మకత ప్రశ్నలకు సమాధానాలు<br>• భాషాంశాలు<br>1. పదజాలం; పదాలు; అర్థాలు, నానార్థాలు ప్రకృతి, వికృతులు<br>• వ్యాకరణాంశాలు<br>సంధిపదాలు; సవర్ణ, గుణ, యణాదేశ, అత్వ, ఇత్వ, త్రిక సంధి పదాల అధ్యయనం. | పాఠ్యపుస్తకం<br>వ్యాకరణ చంద్రిక | • ఉపాధ్యాయుడు వ్యాసరూప, సృజనాత్మకత ప్రశ్నలకు, సరళంగాను, సృజనాత్మకంగాను, సొంతంగా రాయడానికి శిక్షణనివ్వడం.<br>• ముఖ్యంగా క్రింది వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలకు జవాబులు రాయడానికి మార్గదర్శనం చేయడం<br>• **వ్యాసరూప ప్రశ్న:**<br>• ఎఱ్ఱన చంద్రోదయాన్ని, వెన్నెల విస్తరించిన తీరును వివరించిన విధం రాయండి.<br>• **సృజనాత్మక ప్రశ్న:**<br>మీకు నచ్చిన ప్రకృతి సౌందర్యాన్ని మంచి మాటలతో సొంత మాటల్లో రాయండి (సూర్యోదయం లేదా చంద్రోదయం)<br>• భాషాంశాలు – పదజాలం.<br>• భాషాంశాల్లో ముఖ్యంగా పదజాలంలో; పదాలు; అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, పర్యాయపదాలు, సొంత వాక్యాలు, నానార్థాలు ప్రకృతి, వికృతులు– అవగాహన కల్పించడం. రూపకాలంకారాన్ని బోధించడం. | • ముఖ్యమైన వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలకు సరళ భాషలో సొంతంగా జవాబులు రాయగల్గడం, చదవడం<br>• మిగిలిన వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలకు సొంతంగా సమాధానాలను రాయగల్గడం.<br>• పదజాలం, వ్యాకరణాంశాల్లో ఉపాధ్యాయుడు బోధించిన ప్రత్యేక అంశాలపై అవగాహన కలిగి జవాబులను రాయగల్గడం.<br>• సొంత వాక్యాలను రాయగలిగే నైపుణ్యాలను ప్రదర్శించడం. | • కవి వెన్నెలను వర్ణించడానికి ఏ ఏ అంశాలను ఎన్నుకున్నారో రాయడం.<br>• పాఠం ఆధారంగా ఎఱ్ఱన రచనా శైలిని సొంతమాటల్లో 10 వాక్యాలు రాయడం.<br>• పద్యపదాలకు గణ విభజన చేయడం వృత్తాలను గుర్తించడం. తేటగీతి, ఆటవెలది పద్య లక్షణాలను రాసి ప్రదర్శించడం. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 7 | **5. శతక మధురిమ**<br>• కవి పరిచయాలు – అధ్యయనం<br>• శతక ప్రక్రియ<br>• 1 నుండి 9వ పద్యం వరకు అధ్యయనం.<br>• కంఠస్థ పద్యాలు – భావాలు<br>• ప్రతిపదార్థ పద్యాలు – అధ్యయనం<br>• విద్యార్థుల్లో నైతిక విలువలను, సద్గుణాలను పెంపొందింపజేయడం.<br>• శతక పద్యాలపట్ల అభిరుచిని కల్గించడం.<br>• పద్య పఠనాశక్తిని పెంపొందించడం | పాఠ్యపుస్తకం,<br>అంతర్జాలంలోని చిత్రాలు | • ఉపాధ్యాయుడు ఏనుగు లక్ష్మణకవి, తరిగొండ వేంగమాంబ, మారద వెంకయ్య, కంచర్ల గోపన్న మొదలగు వారిని గూర్చి పరిచయం చేయడం. శతక ప్రక్రియను వివరించడం. మార్గదర్శనం చేయడం.<br>• పద్యాలను ప్రభావోత్పాదకంగాను, దోషరహితంగాను, ఆదర్శపఠనం చేయడం<br>• ముఖ్యంగా ఈ క్రింది పద్యాలను కంఠస్థీకరణ చేయడం. వాటికి ప్రతిపదార్థాలను, భావాలను వ్రాయడంలో శిక్షణనివ్వడం<br>1. నీరము ...... గొల్లువారికిన్!<br>2. పట్టుగనీశ్వరుండు .... పయోనిధీ!<br>3. తనదేశంబు .... చింతామణి!<br>4. ఉరుగుణ .... భాస్కరా!<br>5. చిక్కని పాలపై .... పయోనిధీ!<br>6. జాతుల్సెప్పుట .... శ్రీకాళహస్తీశ్వరా!<br>• అనుబంధ పద్యాలపై కూడా చక్కని అవగాహన కల్పించడం, కంఠస్థీకరణ చేయువిధంగా శిక్షణనివ్వడం.<br>• నూతన పదాలకు అర్థాలను బోధించడం | • అన్ని పద్యాలను ఉపాధ్యాయుని ఆదర్శ పఠనంతో ప్రభావతులై దోషరహితంగా, భావయుక్తంగా చదవగలగడం.<br>• కవి పరిచయాలను సొంత వాక్యాలలో రాయగల్గడం.<br>• శతకమనే ప్రక్రియను సొంత మాటల్లో వివరంగా రాయగల్గడం<br>• ఉపాధ్యాయుడు ముఖ్యంగా చదవమని సూచించిన ఆరు పద్యాలను కంఠస్థం చేయడం. ఆ పద్యాలకు ప్రతిపదార్థాలను, భావాలను రాయడం. | • కింది పద్యాల పూరించి వాటికి ప్రతిపదార్థాలు, భావాలు రాయడం<br>1. కరిరాజున్ ... కారోక్తులన్<br>2. స్థిరతర..భాస్కరా<br>3. వఱదైన... సుమతీ<br>• సుమతి, వేమన, కుమార శతకాలలోని బాగా నచ్చిన ఆరు పద్యాలను సేకరించి వాటికి భావాలను వ్రాసి ప్రదర్శించడం<br>• బద్దెన, ధూర్జటి, వడ్డాది సుబ్బరాయకవి వీరిని గురించి సొంత మాటల్లో కవి పరిచయం రాయడం. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 8 | **5. శతక మధురిమ**<br>• వ్యక్తీకరణ - సృజనాత్మకత<br>• వ్యాసరూప ప్రశ్నలు - సృజనాత్మక ప్రశ్నలు<br>• భాషాంశాలు: పదజాలం; పదాలు; అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, పర్యాయపదాలు, సొంతవాక్యాలు, నానార్థాలు, ప్రకృతి, వికృతులు<br>• వ్యాకరణాంశాలు: విసర్గసంధి పదాలు, వృత్త్యనుప్రాసాలంకారము - ఉదాహరణలు<br>• ప్రాజెక్టు పని | పాఠ్యపుస్తకం<br>గ్రంథాలయం<br>వ్యాకరణ చంద్రిక | **వ్యక్తీకరణ, సృజనాత్మకత:**<br>• ఉపాధ్యాయుడు వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలపై విద్యార్థుల్లో సమాధానాలు సొంతంగా వ్రాయగలిగే శక్తిని పెంపొందించడం<br>• ముఖ్యంగా క్రింది ప్రశ్నలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి, జవాబులు రాయడం. మార్గదర్శనం చేయడం.<br>**వ్యాసరూప ప్రశ్నలు:**<br>• పాఠ్యాంశం ఆధారంగా సజ్జనుని లక్షణాలు రాయండి.<br>• నైతిక విలువలు అంటే ఏమిటి? మీరు గమనించిన విలువలను పేర్కొనండి.<br>**సృజనాత్మక వ్యక్తీకరణ:**<br>• మీ పాఠశాల భాషోత్సవానికి ముఖ్య అతిథులుగా వచ్చిన శతక కవులను ఇంటర్వ్యూ చేయడానికి అవసరమైన ప్రశ్నావళిని రూపొందించండి.<br>• అనుబంధ ప్రశ్నలను విద్యార్థులు వ్రాయడంలో చక్కని సూచనలు అందించుట.<br>• భాషాంశాల విషయంలో ఉపాధ్యాయుడు పాఠ్య భాగంలోని నిర్దేశిత పదజాలంపై శిక్షణ అందించడం.<br>• వ్యాకరణాంశాల్లో విసర్గ సంధిని సోదాహరణంగా వివరించండి. వృత్త్యనుప్రాసాలంకారాన్ని పరిచయం చేసి ఉదాహరణలను బోధించడం.<br>• గణాలను గుర్తించుట. | • ముఖ్యమైన వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలకు సరళ భాషలో సొంతంగా జవాబులు రాయగల్గడం, చదవడం<br>• మిగిలిన వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలకు సొంతంగా సమాధానాలను రాయగల్గడం.<br>• పదజాలం, వ్యాకరణాంశాల్లో ఉపాధ్యాయుడు బోధించిన ప్రత్యేక అంశాలపై అవగాహన కలిగి జవాబులను రాయగల్గడం.<br>• వృత్త్యనుప్రాస అలంకారాన్ని గుర్తించడం<br>• గణాలను గుర్తించటం | • పేదలకు దానం చేయడం వల్ల మనం మేలును గురించి మిత్రునికి లేఖ రాయడం.<br>• పాఠశాల గ్రంథాలయానికి వెళ్ళి శతక పద్య పుస్తకాలను తీసుకొని నచ్చిన పద్యములను భావసహితంగా రాయడం.<br>• తెలుగు సాహిత్యంలో శతక కవులు, వారు రచించిన శతకాలను తెలుపుతూ ఒక పట్టికను తయారుచేయడం.<br>• శతక పద్యాలు చదవమని తెలుపుతూ ఒక కరపత్రం రూపొందించడం. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 9 | **6. మా ప్రయత్నం**<br>• కవి పరిచయం, ప్రక్రియ, నేపథ్యం, ప్రక్రియా పరిచయం.<br>• పాఠ్యభాగ అధ్యయనం<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకత<br>1. లఘుసమాధాన ప్రశ్నలు<br>2. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>3. సృజనాత్మకత ప్రశ్నలు<br>• భాషాంశాలు<br>పదజాలం: అర్థాలు, సొంత వాక్యాలు, పర్యాయపదాలు<br>• వ్యాకరణాంశాలు<br>1. అంత్యానుప్రాస, ముక్తపదగ్రస్త, యమక, లాటానుప్రాస అనే అలంకారాలను అధ్యయనం చేయటం.<br>2. అవ్యయీభావ, ఇతర సమాసాల అధ్యయనం<br>• ప్రాజెక్టు పని | పాఠ్యపుస్తకం,<br>అంతర్జాలంలోని చిత్రాలు<br>వ్యాకరణ చంద్రిక | • పీఠిక ప్రక్రియను వివరించడం.<br>• పాఠ్యభాగాన్ని ప్రభావోత్పాధకంగాను, భావయుక్తంగాను, దోషరహితంగాను, ఆదర్శపఠనం చేయడం.<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకతకు చెందిన ముఖ్యమైన ప్రశ్నలపై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులకు అవగాహన కల్పించడం.<br>• **లఘుప్రశ్నలు:**<br>1. 'సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు ఉండదు.' – దీనితో మీరు ఏకీభవిస్తున్నారా?<br>2. 'ప్రతి వాళ్ళు ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని' అని స్త్రీల గురించి రచయిత్రులు ఎందుకన్నారు?<br>• **వ్యాసరూప ప్రశ్నలు:**<br>1. చరిత్ర నిర్మాతలుగా ప్రధానంగా స్త్రీలు ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలు రాయండి.<br>• **సృజనాత్మక ప్రశ్న:**<br>మీ పాఠశాల వార్షికోత్సవమునకు ముఖ్య అతిధులుగా వచ్చిన స్త్రీవాద రచయిత్రులతో ఇంటర్వ్యూ చేయడానికి ఒక ప్రశ్నావళిని రూపొందించండి.<br>• **భాషాంశాలు:** పదజాలం; పదాలు; అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, పర్యాయపదాలు, సొంతవాక్యాలు, నానార్థాలు, ప్రకృతి, వికృతులు రాయగల్గడం. | • పీఠిక ప్రక్రియను విద్యార్థులు సొంతంగా వ్రాయగల్గడం.<br>• పాఠ్యాంశాన్ని ఆదర్శ పఠనం విని విద్యార్థులు దోష రహితంగా చక్కగా చదవగలగడం.<br>• ఉపాధ్యాయుడు ముఖ్యంగా ప్రత్యేకంగా బోధించిన లఘు, వ్యాస, సృజనాత్మక ప్రశ్నలపై శ్రద్ధ వహించడం.<br>• పదజాలం ఉపాధ్యాయుడు బోధించిన ప్రత్యేక అంశాలపై అవగాహన కలిగి జవాబులను రాయగల్గడం.<br>• అవ్యయీభావ సమాసాన్ని గురించి రాయగల్గడం | • పాఠ్యభాగ రచయిత్రుల కవి పరిచయాలను సొంత మాటల్లో రాయడం.<br>• మహిళావరణం అనే పేరు సరిపోతుందని మీరు భావిస్తున్నారా? ఎందుకు?<br>• ఈ స్త్రీలందరు చరిత్రను నిర్మించేందుకు ఎంత మూల్యం చెల్లించారూ తెలుసుకుంటే మా గుండెలు బరువెక్కాయి అని పీఠికా కర్తలు ఎందుకు భావించారు?<br>• స్త్రీలపై జరుగుతున్న వివక్షతను ఖండిస్తూ మహిళలు ధైర్యంగా ఉండాలనని ప్రబోధిస్తూ ఒక కరపత్రాన్ని రూపొందించండి. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 10 | **7. మాణిక్యవీణ**<br>• కవి పరిచయం, ప్రక్రియ, నేపథ్యం, ప్రక్రియా పరిచయం, వచన కవితా ప్రక్రియ<br>• పాఠ్యభాగ అధ్యయనం<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకత<br>1. లఘుసమాధాన ప్రశ్నలు<br>2. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>3. సృజనాత్మకత ప్రశ్నలు<br>• భాషాంశాలు<br>పదజాలం: అర్థాలు, సొంత వాక్యాలు, పర్యాయపదాలు<br>• వ్యాకరణాంశాలు<br>1. నుగాగమ, ద్విరుక్తటకార సంధులు అధ్యయనం<br>2. సమాస పదాలు అధ్యయనం<br>3. శ్లేషాలంకారము అధ్యయనం.<br>• ప్రాజెక్టు పని | పాఠ్యపుస్తకం,<br>అంతర్జాలంలోని చిత్రాలు<br>వ్యాకరణ చంద్రిక | • పాఠ్యభాగాన్ని ప్రభావోత్పాదకంగాను, దోషరహితంగాను, ఆదర్శపఠనం చేయడం<br>• విద్వాన్ విశ్వం గురించి సొంత మాటల్లో రాయగల సమర్థతను కల్గించడం.<br>• వచన కవితా ప్రక్రియను వివరించడం.<br>• ఉపాధ్యాయుడు వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలకు విద్యార్థులు సొంతంగా, సరళంగా సమాధానాలు వ్రాయగలిగే సమర్థతను కలిగించడం.<br>**వ్యక్తీకరణ, సృజనాత్మకత:**<br>• ఉపాధ్యాయుడు వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలపై విద్యార్థుల్లో సమాధానాలు సొంతంగా వ్రాయగలిగే శక్తిని పెంపొందించడం<br>• ముఖ్యంగా క్రింది ప్రశ్నలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి, జవాబులు రాయడం. మార్గదర్శనం చేయడం.<br>• మానవ ప్రస్తానాన్ని కవి వర్ణించిన తీరును వివరించుట<br>• మాణిక్యవీణ పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.<br>• **భాషాంశాలు – పదజాలం:**<br>• భాషాంశాల్లో ముఖ్యంగా పదజాలంలో; పదాలు; అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, పర్యాయపదాలు, సొంత వాక్యాలు, నానార్థాలు ప్రకృతి, వికృతులు– అవగాహన కల్పించడం. శ్లేషాలంకారాన్ని పాఠ్యభాగంలోని ఉదాహరణతో సమన్వయించి బోధించడం. | • విద్యార్థులు విద్వాన్ విశ్వం గురించి సొంత మాటల్లో రాయగల్గడం<br>• వచన కవితా ప్రక్రియను విద్యార్థులు సొంతంగా వ్రాయగల్గడం.<br>• ఉపాధ్యాయుడు పాఠానికి సంబంధించి వ్యాస రూప ప్రశ్నలను నిర్దేశించిన విధానంలో జవాబులు రాయగల్గడం.<br>• పదజాలం ఉపాధ్యాయుడు బోధించిన భాషాంశాలపై అవగాహన కలిగి ఉండడం.<br>• శ్లేషాలంకారాన్ని సోదాహరణంగా గ్రహించడం. | • దిన, వార పత్రికల ఆధారంగా మీకు నచ్చిన రెండు కవితలను సేకరించి ఒక నివేదికను రూపొందించడం<br>• విద్వాన్ విశ్వం గారి కవిత్వాన్ని ప్రశంసిస్తూ మిత్రునికి లేఖ రాయడం.<br>• మానవజీవితంలో కలిగిన మార్పులను, అభివృద్ధిని వర్ణిస్తూ పది పంక్తుల్లో ఒక కవితను రాయడం.<br>• జాతీయాలను ఉపయోగించి సొంత వాక్యాల్లో ప్రయోగించడం. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఇచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 11 | **8. గోరంత దీపాలు**<br>• కవి పరిచయం, ప్రక్రియ, నేపథ్యం, ప్రక్రియా పరిచయం, వచన కవితా ప్రక్రియ<br>• పాఠ్యభాగ అధ్యయనం<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకత<br>1. లఘుసమాధాన ప్రశ్నలు<br>2. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>3. సృజనాత్మకత ప్రశ్నలు<br>• భాషాంశాలు<br>పదజాలం: అర్థాలు, సొంత వాక్యాలు, పర్యాయపదాలు<br>• వ్యాకరణాంశాలు<br>1. శ్చుత్వసంధి – అధ్యయనం<br>2. ద్విరుక్తటకారసంధి – అధ్యయనం<br>3. అత్వ, పుంప్వాదేశసంధి పదాల అధ్యయనం.<br>• ప్రాజెక్టు పని | పాఠ్యపుస్తకం,<br>అంతర్జాలంలోని చిత్రాలు<br>వ్యాకరణ చంద్రిక | • ఉపాధ్యాయుడు పులికంటి కృష్ణారెడ్డి గారి కవి పరిచయం, కథానిక అనే ప్రక్రియను వివరించి చెప్పడం.<br>• పాఠ్యభాగాన్ని ప్రభావోత్పాధకంగాను, భావయుక్తంగాను, దోషరహితంగాను, ఆదర్శపఠనం చేయడం.<br>• నూతన పదాలకు అర్థాలను, భావావిష్కరణ చేయడం.<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకతకు చెందిన ముఖ్యమైన ప్రశ్నలపై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులకు అవగాహన కల్పించడం.<br>• **లఘుప్రశ్నలు:**<br>1. గోరంత దీపాలు పాఠ్యభాగం ద్వారా మీరు గ్రహించిన అయిదు విషయాలు ఏవి?<br>2. “ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకాలే మనకు నేస్తాలు” – దీనితో మీరు ఏకీభవిస్తున్నారా? ఎందుకు<br>• **వ్యాసరూప ప్రశ్న:**<br>1. గోరంతదీపాలు పాఠం ద్వారా వృద్ధుని స్వభావాన్ని, గొప్పతనాన్ని వివరించండి.<br>• **సృజనాత్మక ప్రశ్న:**<br>1. మీ పాఠశాల గురించి మంచి మంచి పదాలతోను, ఆకర్షణీయంగా వర్ణించండి.<br>• **భాషాంశాలు:** పదజాలం; పదాలు; అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, పర్యాయపదాలు, సొంతవాక్యాలు, నానార్థాలు, ప్రకృతి, వికృతులు<br>• వ్యాకరణాంశాలు: సంధిపదాలు; అలంకాలం; గణాలను గుర్తించుట | • కవి పరిచయాన్ని కథానికా ప్రక్రియను విద్యార్థులు సొంతంగా వ్రాయగల్గడం.<br>• ఉపాధ్యాయుడు పాఠానికి సంబంధించి ముఖ్యమైన లఘు, వ్యాస,సృజనాత్మక ప్రశ్నలను నిర్దేశించిన విధానంలో జవాబులు సొంతంగా రాయగల్గడం.<br>• భాషాంశాలయందు పాఠ్యబోధనలో ఉపాధ్యాయుడు నిర్దేశించిన వ్యాకరణాంశాలకు సంబంధించిన వాటికి దోషరహితంగా జవాబులు రాయడం | • గ్రంథాలయాలకు వెళ్ళి మానవ సంబంధాలకు సంబంధించిన విషయాలపై కథలను సేకరించి ప్రదర్శించడం.<br>• వృద్ధుడు, ప్రయోజకుడైన యువకుడుకి మధ్య ఉన్న సంబంధం ఎటువంటిది? వారి మధ్య ఉన్న సంబంధాన్ని, అనురాగాన్ని సొంతమాటల్లో రాయడం.<br>• అనాధలను ఆదుకోవలసిన అవసరాన్ని తెలుపుతూ ఒక కరపత్రం రూపొందించుటం. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 12 | **9. భిక్ష**<br>• కవి పరిచయం, ప్రక్రియ, నేపథ్యం, కథనం<br>• పాఠ్యభాగంలోని 1 నుండి 12 పాఠాల అధ్యయనం<br>• కంఠస్థ పద్యాలు, ప్రతిపదార్థ వివరణలు<br>• నూతన పదాలకు అర్థాలను గ్రహించగలగడం<br>• క్రోధం వల్ల కలిగే అనర్థాలను వివరించి చెప్పడం. | పాఠ్యపుస్తకం,<br>గ్రంథాలయాలు | • ఉపాధ్యాయుడు శ్రీనాథుని కవి పరిచయం, కావ్య ప్రక్రియను వివరించి చెప్పడం. లఘు ప్రశ్నలకు సమాధానాలుగా వాటిని రాయడానికి శిక్షణ అందించడం.<br>• పాఠ్యాంశంలోరి పద్యాలను ప్రభావోత్పాధకంగాను, భావయుక్తంగాను, దోషరహితంగాను, ఆదర్శపఠనం చేయడం.<br>• ముఖ్యంగా ఈ క్రింది పద్యాలను కంఠస్థీకరణ చేయడం. వాటికి ప్రతిపదార్థాలను, భావాలను వ్రాయడంలో శిక్షణనివ్వడం<br>1. వేదపురాణ .... ఘల్లనన్<br>2. ఆకంఠంబుగ .... తాపసుల్<br>• అనుబంధ పద్యాలను కూడా చదివించి వాటికి భావాలను చెప్పించగలగడం.<br>• నూతన పదాలకు అర్థాలను బోధించడం.<br>• ప్రాచీన తెలుగు సాహిత్యంపైనే, పద్యసాహిత్యంపైన అభిరుచిని కల్గించడం. | • కవి పరిచయాలను కావ్య ప్రక్రియను ఉపాధ్యాయుని బోధనతో సొంత పదాలతో రాయగల్గడం.<br>• అధ్యాపకుని ఆదర్శపఠన ప్రభావంతో ప్రభావితుడై పద్యాలను దోషాల్లేకుండా చదవగలగడం.<br>• ఉపాధ్యాయుడు సూచించిన విధంగా సూచించిన రెండు పద్యాలను కంఠస్థం చేయడం. ఆ పద్యాలకు ప్రతిపదార్థాలను, భావాలను రాయడం.<br>• అనుబంధ కంఠస్థ పద్యాలపై శ్రద్ధచూపడం.<br>• వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలపై శ్రద్ధచూపడం. | • 'భిక్ష' పాఠ్యాంశం నేపథ్యం వ్రాయడం.<br>• శ్రీనాథుని గ్రంథాలకు వాటి విశేషాలను తెలియజేసే విధంగా ఒక నివేదికను రూపొందించడం.<br>• కాశీ పుణ్యక్షేత్ర విశేషాలను తెలుసుకొని రాయడం.<br>• కోపం వల్ల కలిగే అనర్థాలను తెలిపే పద్యాలను సేకరించి ప్రదర్శించడం. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 13 | **9. భిక్ష**<br>వ్యక్తీకరణ – సృజనాత్మకత<br>• వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>• సృజనాత్మక సమాధాన ప్రశ్నలు<br>• భాషాంశాలు: పదజాలం; పదాలు; అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, పర్యాయపదాలు, సొంతవాక్యాలు, నానార్థాలు, ప్రకృతి, వికృతులు<br>• వ్యాకరణాంశాలు: సవర్ణ, గుణ, త్రిక, గసడదవాదేశ, యడాగమ సంధి పదాలను అధ్యయనం చేయడం<br>• అర్థాంతరన్యాసాలంకారం – అధ్యయనం<br>• పదాలు – గణాల గుర్తింపు | పాఠ్యపుస్తకం<br><br>వ్యాకరణ చంద్రిక | **వ్యక్తీకరణ, సృజనాత్మకత:**<br>• ఉపాధ్యాయుడు వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలపై అవగాహన కల్పించడం. జవాబులను రాయడంలో విద్యార్థులకు శిక్షణనివ్వడం.<br>• ముఖ్యంగా క్రింది ప్రశ్నలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి, జవాబులు రాయడం. మార్గదర్శనం చేయడం.<br>**వ్యాసరూప ప్రశ్న:**<br>• కోపం మనిషికి విచక్షణను నశింపజేస్తుంది. – దీనిని భిక్ష పాఠం ఆధారంగా వ్రాయండి.<br>**సృజనాత్మక ప్రశ్న:**<br>• కోపం తగ్గించుకోవడం మంచిదనే విషయాన్ని తెలుపుతూ మిత్రునికి లేఖ.<br>**భాషాంశాలు:**<br>• పదజాలం: పాఠ్యభాగంలో నిర్దేశించిన పదాలకు అర్థాలు, సొంతవాక్య ప్రయోగం, పర్యాయపదాలు, నానార్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, ప్రకృతి–వికృతిలపై శిక్షణనివ్వడం.<br>**వ్యాకరణాంశాలు:**<br>• వివిధ అంశాల్లో సంధి కార్యాల్లో వివరణ, అర్థాంతరన్యాసాలంకారాన్ని సోదాహరణంగా వివరించడం. పదాలకు గణాలను గుర్తించగలిగే సమర్థతను పెంపొందించడం. | • వ్యాసరూప, సృజనాత్మక ప్రశ్నలపై శ్రద్ధచూపడం.<br>• జవాబులు, సరళంగా, దోషరహితంగా రాయగలగడం.<br>• అనుబంధ ప్రశ్నలపై కూడా శ్రద్ధచూపి సరళ భాషలో జవాబులు రాయగల్గడం.<br>భాషాంశాలు<br>• పదజాలానికి చెందిన వాటికి దోషరహితంగా జవాబులు రాయగల్గడం.<br>వ్యాకరణాంశాలు:<br>• వ్యాకరణాంశాలపై అవగాహన పెంపొందించుకోవడం<br>• పదాలకు గణాలను గుర్తించగల్గడం. | • 'భిక్ష' పాఠ్యభాగ సారాంశాన్ని సొంత మాటల్లో వ్రాయుము.<br>• భిక్ష, రక్ష, పరీక్ష, సమీక్ష, విపక్ష వంటి పదాలతో చక్కని భావానిన అందించే ఒక కవితను రాసి ప్రదర్శించండి.<br>• శ్రీనాథుని మధురమైన ఐదు సీస పద్యాలను సేకరించి ప్రదర్శించండి.<br>• 'భిక్ష' పాఠంలోని పద్యపాదాలకు గణ విభజనచేసి, పద్య లక్షణాలను రాయడం. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 14 | **10. చిత్రగ్రీవం**<br>• కవి పరిచయం, ప్రక్రియ, నేపథ్యం, ప్రక్రియా పరిచయం, వచన కవితా ప్రక్రియ<br>• పాఠ్యభాగ అధ్యయనం<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకత<br>1. లఘుసమాధాన ప్రశ్నలు<br>2. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>3. సృజనాత్మకత సమాధాన ప్రశ్నలు<br>• భాషాంశాలు<br>పదజాలం: పదాలు, అర్థాలు, సొంత వాక్యాలు, పర్యాయపదాలు<br>• వ్యాకరణాంశాలు<br>1. శ్లేష, అర్థాంతరన్యాసాలంకారాలు సోదాహరణంగా అధ్యయనం<br>• పద్యలక్షణాలు : అధ్యయనం | పాఠ్యపుస్తకం,<br>గ్రంథాలయం<br>వ్యాకరణ చంద్రిక | • ఉపాధ్యాయుడు ధన గోపాల్ ముఖర్జీ కవి పరిచయం, కథానిక అనే ప్రక్రియను వివరించి చెప్పడం.<br>• పాఠ్యభాగాన్ని ప్రభావోత్పాధకంగాను, భావయుక్తంగాను, దోషరహితంగాను, ఆదర్శపఠనం చేయడం.<br>• నూతన పదాలకు అర్థాలను, భావావిష్కరణ చేయడం.<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకతకు ప్రశ్నలకు జవాబులు రాయడంలో శిక్షణనందివ్వడం. ముఖ్యంగా క్రింది అంశాలపట్ల విద్యార్థులను అప్రమత్తం చేయడం. సొంతంగా రాయలిగే సమర్థతను పెంచడం.<br>• **లఘుప్రశ్నలు:**<br>1. చిత్రగ్రీవం గురించి మీకు ఆశ్చర్యం కల్గించిన విషయాలు ఏవి?<br>2. మానవులను పావురాలకు మిత్రులు, సహచరులని రచయిత ఎందుకు అన్నారు?<br>• **వ్యాసరూప ప్రశ్నలు:**<br>1. చిత్రగ్రీవం పాఠం గురించి సొంత మాటల్లో రాయండి.<br>2. శిశువుల పెంపకంలో పక్షులను మానవులకు మధ్యగల సామ్యాలను రాయండి.<br>• భాషాంశాలు: పదజాలం; వ్యాకరణాంశాలకు సంబంధించిన వాటికి జవాబులు వ్రాయగల్గుటకు శిక్షణ అందించడం. | • కవి పరిచయాన్ని విద్యార్థులు సొంతంగా వ్రాయగల్గుతారు.<br>• ఆదర్శపఠనం ద్వారా పాఠ్యాంశాన్ని దోషరహితంగా చదివి పాఠ్యాంశ సారాంశాన్ని గ్రహించడం.<br>• లఘు, వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు సొంతమాటల్లో రాయగల్గడం.<br>• ముఖ్యంగా చదవ వలసిన శ్రద్ధ చూపడం.<br>• ఇతర అనుబంధ ప్రశ్నలకు కూడా జవాబులు సమర్థవంతంగా వ్రాయగల్గడం.<br>• భాషాంశాలయందు పదజాలం, వ్యాకరణ అంశాలకు జవాబులు రాయగల్గడం | • 'చిత్రగ్రీవం' అనే పాఠ్యభాగ నేపథ్యాన్ని , కథానిక ప్రక్రియను సొంత మాటల్లో రాయండి.<br>• మీకు తెలిసిన ఒక పక్షి గురించి తెలుసుకొని, దాని జీవన విధానాన్ని తెలుపుతూ ఒక వ్యాసం రాయండి.<br>• సెల్‌ఫోన్ టవర్‌ల ద్వారా మూగజీవాలకు కలుగుతున్న ఇబ్బందులను గురించి మిత్రుల మధ్య జరిగిన సంభాషణను రూపొందించండి.<br>• పక్షులను రక్షించాలని కోరుతూ కొన్ని నినాదాలు రాయండి. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 15 | **11. రామాయణం – బాలకాండ**<br>• బాలకాండ అధ్యయనం<br>• పాత్ర స్వాభావాలు<br>• సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు<br>• విషయాత్మక ప్రశ్నలు<br>• వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>• వాక్యాలు – కాండం పేరు గుర్తించి వ్రాయుట. | పాఠ్యపుస్తకం | • బాలకాండ కథా భాగం ఆధారంగా వివిధ ప్రశ్నలపై అవగాహన కల్పించుట.<br>• క్రింది ప్రశ్నలపై ప్రత్యేక దృష్టిని పెట్టడం.<br>• **పాత్ర స్వభావం :** 1. దశరథుడు 2. శ్రీరాముడు 3. విశ్వామిత్రుడు 4. లక్ష్మణుడు<br>• **సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు**<br>1. "రాముడిని వదలి ఒక్క క్షణమైనా బతకలేను" అని దశరథుడు అన్న మాటల ద్వారా మీరేమి గ్రహించారు?<br>2. "రాజు ఎలావుంటే ప్రజలు అలాగే అంటారు" అని కవి మాటలను బట్టి గ్రహించిన విషయాలలేమిటి?<br>• **విషయాత్మక ప్రశ్నలు**<br>1. తాటకి వధ గురించి రాయండి.<br>• **వ్యాసరూప సమాధాన ప్రశ్నలు**<br>1. రామాయణ రచనకు వాల్మీకికి ప్రేరణ కలిగించి విధానం ఎట్టిది?<br>2. రామలక్ష్మణులు విశ్వామిత్రుని యాగాన్ని రక్షించిన విధం వ్రాయండి.<br>3. సీతాస్వయంవర వృత్తాంతాన్ని సొంత మాటల్లో రాయండి.<br>• వాక్యాలు – కాండ పేరు వ్రాయడం కథాభాగాన్ని, పాఠ్యభాగం ఆధారంగా చదివించడం, కాండ పేరు గుర్తించి వ్రాసేవిధంగా మార్గదర్శనం చేయడం | • ఉపాధ్యాయుడు ప్రభావోత్పాకంగా చేసిన ఆదర్శపఠనం ద్వారా చక్కగా దోషరహితంగా చదవడం.<br>• ఉపాధ్యాయుడు నిర్దేశించిన ముఖ్యమైన ప్రశ్నలపట్ల ప్రత్యేక దృష్టిని పెట్టడం.<br>• అనుబంధ ప్రశ్నలపై కూడా అవగాహన కల్గియుండటం.<br>• పాఠ్యభాగంలోని వాక్యాలు చదివి కాండ పేరు వ్రాయగల్గడం.<br>• రామాయణ ప్రాశస్త్యాన్ని గ్రహించడం. | • తాటకి, ఋష్యశృంగుడు అనే పాత్ర స్వభావాలను గూర్చి రాయండి.<br>• గురువు అనుగ్రహిస్తే ఇవ్వలేనిది ఏమిటి? శిష్యుడు పొందలేనిది ఏమిటి? దీని ద్వారా గ్రహించిన విషయాలు ఏమిటి?<br>• దశరథుడు చేసిన పుత్ర కామేష్టి ఎట్టిది? దాని ఫలితంగా ఏమి జరిగింది?<br>• ఉత్తమ విద్యార్థుల లక్షణాలను పేర్కొనండి.<br>• రామ లక్ష్మణ భరత, శత్రుఘ్నుల జననం గురించి రాయండి.<br>• గంగావతరణ వృత్తాంతాన్ని వివరించండి. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 16 | **12. రామాయణం – అయోధ్యకాండ**<br>• అయోధ్య కాండ – అధ్యయనం<br>• పాత్ర స్వాభావాలు<br>• సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు<br>• విషయాత్మక ప్రశ్నలు<br>• వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>• వాక్యాలు – కాండం పేరు గుర్తించి వ్రాయుట. | పాఠ్యపుస్తకం, | • అయోధ్య కాండ కథా భాగం ఆధారంగా వివిధ ప్రశ్నలపై అవగాహన కల్పించుట.<br>• క్రింది ప్రశ్నలపై ప్రత్యేక దృష్టిని పెట్టడం.<br>• పాత్ర స్వభావం – 1. కైక 2. భరతుడు 3. మంధర<br>• సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు<br>1. "అమ్మా! నీవు చెప్పినట్లే చేస్తా" అని రాముడు కైకతో పలికిన మాటల ద్వారా మీరేమి గ్రహించారు?<br>2. "కఠిన శిల కన్నీటికి కరుగుతుందా? కైక మారదు" అని దశరథుని మాటల ద్వారా మీరేమి గ్రహించారు?<br>3. "మీరు లేకుండా స్వర్గ సుఖాలు లభించినా ఇష్టపడను" అని సీత రామునితో పలికిన మాటల ద్వారా ఏమి గ్రహించారు?<br>• **విషయాత్మక ప్రశ్నలు**<br>1. కైక కోరిన రెండు వరాలు ఏవి? దాని ఫలితమేమిటి?<br>2. శ్రీరాముని పట్టాభిషేకాన్ని ప్రజలు ఎందుకు సమర్థించారు?<br>• **వ్యాసరూప సమాధాన ప్రశ్నలు**<br>1. రాముడు వనవాసానికి వెళ్ళడానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి?<br>2. భరతుడు చేసిన పాదుకాపట్టాభిషేక వృత్తాంతాన్ని రాయండి.<br>• వాక్యాలు – కాండ పేరు వ్రాయడం కథాభాగాన్ని, పాఠ్యభాగం ఆధారంగా చదివించడం, కాండ పేరు గుర్తించి వ్రాసేవిధంగా మార్గదర్శనం చేయడం | • ఉపాధ్యాయుడు ప్రభావోత్పాకంగా చేసిన ఆదర్శపఠనం ద్వారా చక్కగా దోషరహితంగా చదవడం.<br>• ఉపాధ్యాయుడు నిర్దేశించిన ముఖ్యమైన ప్రశ్నలపట్ల ప్రత్యేక దృష్టిని పెట్టడం.<br>• అనుబంధ ప్రశ్నలపై కూడా అవగాహన కల్గియుండటం.<br>• అయోధ్యకాండ లోని అన్ని అంశాలను చదివి విషయావగాహనను పెంచుకోవడం.<br>• పాఠ్యభాగంలోని వాక్యాలు చదివి కాండ పేరు వ్రాయగల్గడం. | • గుహుడు – పాత్ర స్వభావాన్ని రాయండి.<br>• "రాముడు పట్టాభిషిక్తుడైతే అంతకన్నా నాకు ఆనందం ఏముంది?" అని కైక పలికిన మాటల ద్వారా మీరేమి గ్రహించారు?<br>• శ్రీరామునిపై ప్రజలకుగల ఆదరాభిమానాల గురించి రాయండి.<br>• దశరథుని మరణ వార్త వృత్తాంతాన్ని రాయండి.<br>• "చెప్పుడు మాటలు అనర్థాన్ని కలిగిస్తాయి" దీనిని సమర్థిస్తూ రాయండి.<br>• భరతునిక రామునిపై గల భక్తిభావాన్ని అతని త్యాగ నిరతిని సొంత మాటల్లో రాయండి. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 17 | **13. రామాయణం – అరణ్యకాండ**<br>• అరణ్య కాండ – అధ్యయనం<br>• పాత్ర స్వాభావాలు<br>• సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు<br>• విషయాత్మక ప్రశ్నలు<br>• వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>• వాక్యాలు – కాండం పేరు గుర్తించి వ్రాయుట. | పాఠ్యపుస్తకం | • అరణ్య కాండ కథా భాగం ఆధారంగా వివిధ ప్రశ్నలపై అవగాహన కల్పించుట.<br>• క్రింది ప్రశ్నలపై ప్రత్యేక దృష్టిని పెట్టడం.<br>• పాత్ర స్వభావం 1.మారీచుడు 2. శబరి<br>• సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు<br>1. "అన్నా దైన్యాన్ని వదులు, అదే మనకు మేలు చేస్తుంది" అని లక్ష్మణుడు రాముని మాటలతో పలికిన మాటల ద్వారా మీరేం గ్రహించారు?<br>2. "నీ చేతిలో చావడం కంటే శ్రీరాముని చేతులో చావడం నయం" అని మారీచుడు రావణునితో పలికి మాటల ద్వారా మీరేమి గ్రహించారు?<br>• **విషయాత్మక ప్రశ్నలు**<br>1. శూర్పణఖ ఎవరు? ఆమె ఎలా అవమానం పొందింది?<br>2. "మారీచుని పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి" గా ఎందుకు మారింది?<br>• **వ్యాసరూప సమాధాన ప్రశ్నలు**<br>1. రావణుడు మారీచుని సహాయంతో సీతను అపహరించిన విధానం ఎట్టిది?<br>2. పంచవటిలో సీతారామలక్ష్మణుల జీవనం ఎలా సాగింది?<br>• వాక్యాలు – కాండ పేరు వ్రాయడం కథాభాగాన్ని, పాఠ్యభాగం ఆధారంగా చదివించడం, కాండ పేరు గుర్తించి వ్రాసేవిధంగా మార్గదర్శనం చేయడం | • ఉపాధ్యాయుడు ప్రభావోత్పాకంగా చేసిన ఆదర్శపఠనం ద్వారా చక్కగా దోషరహితంగా చదవడం.<br>• ఉపాధ్యాయుడు నిర్దేశించిన ముఖ్యమైన ప్రశ్నలపట్ల ప్రత్యేక దృష్టిని పెట్టడం.<br>• అనుబంధ ప్రశ్నలపై కూడా అవగాహన కల్గియుండటం.<br>• అరణ్యకాండ లోని అన్ని అంశాలను చదివి విషయావగాహనను పెంచుకోవడం.<br>• పాఠ్యభాగంలోని వాక్యాలు చదివి కాండ పేరు వ్రాయగల్గడం. | • జటాయువు, కబంధుడు – పాత్రల స్వభావాన్ని రాయండి.<br>• సీతను రక్షించడానికి జటాయువు చేసిన ప్రయత్నాన్ని వివరించండి.<br>• కబంధుడు శ్రీరామునికి చేసిన ఉపకారం ఎట్టిది?<br>• శబరి శ్రీరామునికోసం ఎలా ఎదురుచూసింది? రాముని ఎట్లు సేవించింది.<br>• విరాధుని వృత్తాంతాన్ని వివరించండి. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 18 | **14. రామాయణం – కిష్కింధకాండ**<br>• కిష్కింధ కాండ – అధ్యయనం<br>• పాత్ర స్వాభావాలు<br>• సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు<br>• విషయాత్మక ప్రశ్నలు<br>• వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>• వాక్యాలు – కాండం పేరు గుర్తించి వ్రాయుట. | పాఠ్యపుస్తకం | • కిష్కింధ కాండ కథా భాగం ఆధారంగా వివిధ ప్రశ్నలపై అవగాహన కల్పించుట.<br>• క్రింది ప్రశ్నలపై ప్రత్యేక దృష్టిని పెట్టడం.<br>• పాత్ర స్వభావం 1. వాలి 2. సుగ్రీవుడు<br>• సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు<br>1. "కాలి అందెలు మాత్రం మా వదిన గారివే, ఆమె పాదాలను నిరంతరం సేవిస్తుంటాను" అన్న లక్ష్మణుడు మాటల ద్వారా మీరేం గ్రహించారు?<br>2. "సుగ్రీవ ఆపదలో ఆదుకున్న వాడేగదా మిత్రుడు" అని శ్రీరాముడు పలికి మాటల ద్వారా మీరేమి గ్రహించారు?<br>• విషయాత్మక ప్రశ్నలు<br>1. సంపాతి వృత్తాంతాన్ని వివరించండి.<br>2. రామసుగ్రీవుల మైత్రి జరిగిన విధం ఎట్టిది?<br>• వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>1. వాలి సుగ్రీవుల వైరానికి గల కారణాలను వివరించండి.<br>2. వాలి సుగ్రీవుల యుద్ధం గురించి రాయండి.<br>3. రామాయణంలో చిత్రింపబడిన అన్నదమ్ముల అనుబంధం గురించి వివరించండి.<br>• వాక్యాలు – కాండ పేరు వ్రాయడం కథాభాగాన్ని, పాఠ్యభాగం ఆధారంగా చదివించడం, కాండ పేరు గుర్తించి వ్రాసేవిధంగా మార్గదర్శనం చేయడం. | • ఉపాధ్యాయుడు ప్రభావోత్పాకంగా చేసిన ఆదర్శపఠనం ద్వారా చక్కగా దోషరహితంగా చదవడం.<br>• ఉపాధ్యాయుడు నిర్దేశించిన ముఖ్యమైన ప్రశ్నలపట్ల ప్రత్యేక దృష్టిని పెట్టడం.<br>• అనుబంధ ప్రశ్నలపై కూడా అవగాహన కల్గియుండటం.<br>• కిష్కింధ కాండ లోని అన్ని అంశాలను చదివి విషయావగాహనను పెంచుకోవడం.<br>• పాఠ్యభాగంలోని వాక్యాలు చదివి కాండ పేరు వ్రాయగల్గడం.<br>• కిష్కింధ కాండ ఆధారంగా స్నేహ మాధుర్యాన్ని గ్రహించగల్గడం | • "తమ్ముని భార్యను చెరపట్టడం అధర్మం" అని రాముని మాటలను బట్టి మీరేమి గ్రహించారు?<br>• వాలి ఎలా జ్ఞానోదయం పొందాడో వివరించండి?<br>• వానరుడు సీతాన్వేషణకై బయలుదేరిన విధానం ఎట్టిది?<br>• శ్రీరాముడు వాలిని చంపడం ధర్మమా? అధర్మమా? నీ సొంతమాటల్లో వివరించండి. |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 19 | **15. రామాయణం – సుందరకాండ**<br>• సుందరకాండ – అధ్యయనం<br>• పాత్ర స్వాభావాలు<br>• సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు<br>• విషయాత్మక ప్రశ్నలు<br>• వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>• వాక్యాలు – కాండం పేరు గుర్తించి వ్రాయుట. | పాఠ్యపుస్తకం | • సుందరకాండ కథా భాగం ఆధారంగా వివిధ ప్రశ్నలపై అవగాహన కల్పించుట.<br>• క్రింది ప్రశ్నలపై ప్రత్యేక దృష్టిని పెట్టడం.<br>• పాత్ర స్వభావం 1. హనుమంతుడు 2. త్రిజట<br>• సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు<br>1. "త్రిజట సీతను ఓదార్చిన విధానం ద్వారా మీరేమి గ్రహించారు"?<br>2. "దూతను చంపడం ధర్మం కాదు" అని విభీషణుడు పలికిన మాటల ద్వారా మీరేమి గ్రహించారు?<br>• విషయాత్మక ప్రశ్నలు<br>1. హనుమంతుడు లంకిణిని సంహరించిన విధానం ఎట్టిది?<br>2. హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానం ఎట్టిది?<br>• వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>1. హనుమంతుడు లంకలో ప్రవేశించి సీతను చూసి మాట్లాడిన విధానం రాయండి.<br>2. లంకాదహన వృత్తాంతాన్ని వివరించండి.<br>• వాక్యాలు – కాండ పేరు వ్రాయడం కథాభాగాన్ని, పాఠ్యభాగం ఆధారంగా చదివించడం, కాండ పేరు గుర్తించి వ్రాసేవిధంగా మార్గదర్శనం చేయడం | • ఉపాధ్యాయుడు ప్రభావోత్పాకంగా చేసిన ఆదర్శపఠనం ద్వారా చక్కగా దోషరహితంగా చదవడం.<br>• ఉపాధ్యాయుడు నిర్దేశించిన ముఖ్యమైన ప్రశ్నలపట్ల ప్రత్యేక దృష్టిని పెట్టడం.<br>• అనుబంధ ప్రశ్నలపై కూడా అవగాహన కల్గియుండటం.<br>• సుందరకాండ లోని అన్ని అంశాలను చదివి విషయావగాహనను పెంచుకోవడం.<br>• పాఠ్యభాగంలోని వాక్యాలు చదివి కాండ పేరు వ్రాయగల్గడం.<br>• సుందరకాండ ఆధారంగా హనుమంతుని శక్తిసామర్థ్యాలను గ్రహించగల్గడం | • మైనాకుడు హనుమంతునికి ఆతిథ్యం ఇవ్వడానికి చేసిన ప్రయత్నాన్ని వివరించండి.<br>• హనుమంతుడు లంకకు చేరిన విధానం రాయండి.<br>• లంకలో అశోక వనాన్ని ఎలా ధ్వంసం చేశాడు?<br>• లంకా దహనానికి కారణం ఎవరు? ఎలా? వివరించండి.<br>• హనుమంతుడు రాక్షస వీరులను చంపిన విధానం రాయండి.<br>• హనుమంతుడు రావణునికి చేసిన ఉపదేశం ఎట్టిది? |

విషయం : తెలుగు (కాంపోజిట్)

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 20 | **16. రామాయణం - యుద్ధకాండ**<br>• యుద్ధకాండ - అధ్యయనం<br>• పాత్ర స్వాభావాలు<br>• సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు<br>• విషయాత్మక ప్రశ్నలు<br>• వ్యాసరూప సమాధాన ప్రశ్నలు<br>• వాక్యాలు - కాండం పేరు గుర్తించి వ్రాయుట. | పాఠ్యపుస్తకం | • యుద్ధకాండ కథా భాగం ఆధారంగా వివిధ ప్రశ్నలపై అవగాహన కల్పించుట.<br>• క్రింది ప్రశ్నలపై ప్రత్యేక దృష్టిని పెట్టడం.<br>• పాత్ర స్వభావం 1. రావణుడు 2. విభీషణుడు<br>• సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు<br>1. "రావణా నీవు యుద్ధంలో అలసిపోయావు. ఇంటికి సేద తీర్చుకుని రా"? అని శ్రీరాముడు రావణునితో పలికిన మాటల ద్వారా మీరేమి గ్రహించారు?<br>2. "సీతను రామునికి అప్పగించడమే మంచిది" అని విభీషణుడు పలికిన మాటల ద్వారా మీరేమి గ్రహించారు?<br>• **విషయాత్మక ప్రశ్నలు**<br>1. విభీషణుడు శ్రీరాముడుని శరణువేడిన విధమెట్టిది?<br>2. అంగద రాయబార విశేషాలను రాయండి.<br>• **వ్యాసరూప సమాధాన ప్రశ్నలు**<br>1. రామరావణ యుద్ధాన్ని వివరించండి.<br>2. "శ్రీరాముడు మూర్తీభవించిన ధర్మమూర్తి" వివరించండి.<br>3. "శ్రీమద్రామాయణం మానవ జాతికి ఆదర్శం" వివరించండి.<br>4. రామాయణంలో నీకు నచ్చిన ఆదర్శ పాత్రలు ఏవి? ఎందుకు నచ్చాయి వివరించండి.<br>• వాక్యాలు - కాండ పేరు వ్రాయడం కథాభాగాన్ని, పాఠ్యభాగం ఆధారంగా చదివించడం, కాండ పేరు గుర్తించి వ్రాసేవిధంగా మార్గదర్శనం చేయడం | • ఉపాధ్యాయుడు ప్రభావోత్పాకంగా చేసిన ఆదర్శపఠనం ద్వారా చక్కగా దోషరహితంగా చదవడం.<br>• ఉపాధ్యాయుడు నిర్దేశించిన ముఖ్యమైన ప్రశ్నలపట్ల ప్రత్యేక దృష్టిని పెట్టడం.<br>• అనుబంధ ప్రశ్నలపై కూడా అవగాహన కల్గియుండటం.<br>• యుద్ధకాండ లోని అన్ని అంశాలను చదివి విషయావగాహనను పెంచుకోవడం.<br>• పాఠ్యభాగంలోని వాక్యాలు చదివి కాండల పేర్లు వ్రాయగల్గడం.<br>• శరణాగతి వల్ల పొందే లాభాలను గ్రహించటం. | • రామాణం మనం ఎందుకు చదవాలి వివరించండి.<br>• శ్రీరాముడు సైన్యంతో లంకనకు చేరిన విధం సొంత మాటల్లో రాయండి.<br>• రావణుని శక్తి అనే ఆయుధ ప్రయోగం వలన కలిగిన పరిస్థితులను రాయండి.<br>• శ్రీరామపట్టాభిషేక వృత్తాంతాన్ని వివరించండి.<br>• సేతు నిర్మాణం జరిగిన తీరును వివరించండి. |